# బీఆర్ఎస్ సభకు తరలిన పార్టీ శ్రేణులు



నర్మెట : సభకు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

- స్వచ్ఛందంగా సభకు హాజరైన ప్రజలు
- ప్రజాప్రతినిధులు, నాయకుల్లో జోష్

బచ్చన్నపేట, అక్టోబర్ 16 : జిల్లా కేంద్రంలో సోమవారం బీఆర్ఎస్ అధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలం నుంచి వేలాదిగా కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి, ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనకయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వివిధ సంఘాల నేతలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

### నర్మెటలో..

నర్మెట : జిల్లా కేంద్రంలో జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆశీర్వదించేందుకు ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు, నాయకులు సభకు వెళ్లిన వారిలో ఉన్నారు.

### తరిగొప్పులలో..

తరిగొప్పుల : జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ సభకు మండల నుంచి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ హరితా సుదర్శన్ గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీలా సంజీవ ఆధ్వర్యంలో వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ దామెర ప్రభుదాసు, బీరెడ్డి జార్జిరెడ్డి, ముక్కెర బుచ్చిరాజు యాదవ్, అర్జుల రమ, అమిరిశెట్టి వీరేందర్, ఎంపీటీసీలు అర్జుల మధుసూదన్‌రెడ్డి, భూక్యా జూంలాల్ నాయక్, టీ మంగ, అధికార ప్రతినిధి చిలివేరు లింగం, బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జొన్నగోని కిష్టయ్య గౌడ్, తాళ్లపల్లి పోచయ్య, భూస యాదయ్య, తాళ్లపల్లి రాజేశ్వర్, మాల్యాల సుధీర్, అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సభకు తరలి వస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజలు

## ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం

### భారీ సంఖ్యలో తరలివచ్చిన గ్రామీణులు

జనగామ రూరల్, అక్టోబర్16: జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ అధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ జయప్రదం అయ్యింది. దీంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నిండింది. వివిధ గ్రామాల నుంచి సభకు ప్రజలు తండోపతండాలుగా రావడంతో సభా వేదిక నిండి పోయింది. అన్ని వర్గాల ప్రజలు సభకు తరలి రావడంతో సభ విజయవంతమయ్యింది. సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సీఎం కేసీఆర్ సభకు వస్తున్న క్రమంలో ప్రజలు అభివాదం చేశారు. సీఎం కేసీఆర్‌పై అభిమానం చాటుకున్నారు. సీఎం కేసీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. కొందరు కుర్చీలపై నిలుచుని సీఎం కేసీఆర్ ప్రసంగం విన్నారు. ఆయన మాట్లాడుతున్న సమయంలో ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తున్న సందర్భంగా మంచి స్పందన వచ్చింది. భారీగా తరలివచ్చిన ప్రజలకు పల్లా గెలుపు ఖాయమని తేలిపోయింది. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, దేశపతి శ్రీనివాస్, మధుసూదనాచారి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, నాగపూరి రాజలింగం, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, సుంకరి మల్లేశం, మున్సిపల్ చైర్మన్ పోకల జమునా లింగయ్య, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, ఎంపీపీలు మేకల కళింగరాజు, గోవర్ధన్, నాగజ్యోతి, హరిత, జడ్పీటీసీలు పద్మజ, శ్రీనివాస్, దీపిక, ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలు చినబోయిన రేఖ, మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలతా రెడ్డి, మండల సర్పంచ్‌లు, ఎంపీటీల ఫోరం అధ్యక్షురాళ్లు బొల్లం శారద, బండ లక్ష్మి, గంగం సతీష్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కౌన్సిలర్లు, ఎంపీటీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **KAZIPET Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **THALLAPALLY RAMULU, S/O. KISTAIAH,** Resident of H.No. 4-53, Raghunathpalle, Warangal. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

రఘునాధపల్లి గ్రామం సర్వే నెం. 342 మం. దీని యొక్క విక్రయించిన ఖాళీ స్థలం యొక్క విస్తీర్ణము 250.00 చ.గ.లు దీనికి సరియగు 209.00 చ.మీ.లు. హద్దులు: తూర్పు: పర్వత వీరయ్య గారి ఖాళీ స్థలము, పడమర: అమ్మినవారి ఖాళీ స్థలము, ఉత్తరం: యస్. హన్మంతరావు గారి ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్ (18'–0") వెడల్పు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS,** ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

## ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 16 : జనగామ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో శాసనసభ ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 7416784671 ఏర్పాటు చేసినట్లు రిటర్నింగ్ అధికారి (ఆర్డీవో) మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఎలాంటి ఫిర్యాదునైనా సంబంధిత హెల్ప్‌లైన్ నెంబర్‌కు చేయాలని కోరారు.

## తాటికొండలో మద్యం పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 16: మండలంలోని తాటికొండ గ్రామంలో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న ఐలోని కిరణ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి రూ.15,620 విలువైన మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ పవన్, ఎస్సై నాగరాజు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లను చూపిస్తున్న పోలీసులు



బూత్ కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ నాయకులు

## బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు
- బూత్ కమిటీల నియామకం

చిల్పూరు, అక్టోబర్ 16 : బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సూచించారు. మండలంలోని పల్లగుట్టలోని చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు గెస్ట్ హౌస్‌లో సోమవారం బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు అనుగుణంగా మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికే సాధ్యమవుతుందన్నారు. అందుకే కారు గుర్తుకే ఓటు వేసి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, సర్పంచ్ బొట్టు మానస, మార్కెట్ డైరెక్టర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, దేవస్థానం డైరెక్టర్ సంపత్‌రాజ్, ఉప సర్పంచ్ బత్తిని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పేరాల సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు బొట్టు చేరాలు, జీడి ఆనందం, అనిల్ పాల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు బిల్లులు సమర్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల సహాయ అధికారి సుహాసిని

**ఎన్నికల సహాయ అధికారి సుహాసిని**

జనగామ చౌరస్తా, అక్టోబర్ 16 : జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ప్రింటింగ్ ప్రెస్, డిజిటల్ ఫ్లెక్సీ దుకాణా నిర్వాహకులు వివిధ పార్టీలకు చెందిన ఎన్నికల ప్రచార ముద్రణల వివరాలు వెంటనే సమర్పించాలని జిల్లా ఎన్నికల సహాయ అధికారి సుహాసిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ నిర్వాహకులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుహాసిని మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థుల ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, కర పత్రాలు ముద్రిస్తే వాటి బిల్లులను తన కార్యాలయంలో అప్పగించాలని తెలిపారు. లేకుంటే ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకుడు కన్న పరశురాములు, డీపీఆర్వో పసునూరి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**VAAGDEVI COLLEGE OF ENGINEERING**
Autonomous | Accredited by NAAC with 'A' Grade | JNTUH Recognised Research Centre
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State
CET CODE: VAGE

**ADMISSION NOTIFICATION - M.TECH**
**Spot Admissions for the A.Y. 2023-24**

Interested candidates can attend the Spot Admissions in to the following M.Tech Specilizations with all original certificates and prescribed fee on **17.10.2023 by 10:30am.**

- Structural Engineering
- Power System Control & Automation
- VLSI System Design
- Power Electronics
- Thermal Engineering
- Computer Science and Engineering

**Note:** Admissions will be made as per the Convener, TSPGECET-2023.

Date: 16.10.2023
Sd/- Principal

8886536969 www.vaagdevi.edu.in